# వడ్డపల్లి ఘటనలో ఆరుగురు నిందితుల అరెస్టు

## రెండు బైకులు- రెండు కత్తులు స్వాధీనం

సత్తెనపల్లి,సెప్టెంబర్ 13(ప్రభ న్యూస్): సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం సమీపంలో ఈనెల 11వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఘటనలో ఆరుగురు ముద్దాయిల అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బి.బ్రహ్మయ్య తెలిపారు. రాచమంటి పవన్ కళ్యాణ్ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ముద్దాయిలపై కేసు నమోదు చేసినట్లు సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ ఎం. సంధ్యారాణి శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. అరెస్ట్ అయిన ముద్దాయిలకు 14 రోజులు పాటు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని తెలిపారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆరుగురు ముద్దాయిలతో పాటు మరో ముద్దాయిని అరెస్టు చేయవలసి ఉందని వారు తెలిపారు. అరెస్ట్ అయిన ముద్దాయిల్లో..గొల్లపల్లి అచ్యుత్, గొల్లపల్లి జీవన్, గర్నెపూడి పవన్, దాసరి కోటేశ్వరరావు, వల్లెం వెంకటేష్, గురజాల విజయ కుమర్ ఉండగా, మరో ముద్దాయి ప్రవీణ్ అరెస్టు చేయవలసి ఉందని వారు వివరించారు.

ఇదిలా ఉండగా ముద్దాయి లందరూ కూడా 21-27 వయస్సు వారు కావడం గమనార్హం. ముద్దాయిల వద్ద నుండ హత్య కు ఉపయోగించిన 2 కత్తులు, 2 మోటార్ సైకిళ్ళు ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలియజేశారు. పట్టణ సీఐ బి.బ్రహ్మయ్య ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఎం. సంధ్యారాణి తన సిబ్బందితో కలిసి ముద్దాయిలను త్వరితగతిన అరెస్టు చేయడంలో ప్రధాన పాత్ర వహించారని చెప్పవచ్చు.



అరెస్టు చేసిన నిందితులతో సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ సంధ్యారాణి, సిబ్బంది



రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

నాదెండ్ల సెప్టెంబర్ 13 ప్రభన్యూస్: అక్రమంగా టాటా ఏసీలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు కాపు కాసి పట్టుకున్న సంఘటన మండలంలోని సాతులూరు చెరువు వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది.నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసరావుపేట మండలం, దొండపాడు గ్రామం వైపు నుండి నరసరావుపేటకు చెందిన రేషన్ బియ్యం సిండికేట్ ముఠా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు అన్న ముందస్తు సమాచారం మేరకు సాతులూరు చెరువు వద్ద బీట్ కానిస్టేబులు కాపు కాసి దొండపాడు రోడ్డు వైపు నుండి వచ్చే టాటా ఏసీని సాతులూరు చెరువు వద్ద ఆపి తనిఖీ నిర్వహించగా అందులో 50 కేజీలు బస్తాలు 85 ఉన్నట్లు గుర్తించారు లారీని తనిఖీ చేసే లోపు టాటా ఏసీ డ్రైవర్ బియ్యాన్ని తరలించే వ్యాపారులు పరారు అయినట్లు పోలీసులు తెలిపారు. టాటా ఏసీ ని ఒక ప్రైవేటు డ్రైవర్ ద్వారా నాదెండ్ల పోలీస్ స్టేషన్ క ు తరలించి, టాటా ఏసీ డ్రైవర్ను వ్యాపారులను గుర్తించి వారిపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.


**లింకు డాక్యుమెంట్లు పోయినవి**

లావు వంశీకృష్ణ, తండ్రి జగన్నాథరావు, డోర్ నెం. 15-11-227, రాజేంద్రనగర్, గుంటూరు. లింకు డాక్యుమెంటు నెం. 67 / 1985 (ఎస్ఆర్ఓ తెనాలి, 2019 / 1991 (ఎస్ఆర్ఓ తెనాలి) తీసుకుని గుంటూరు నుండి తెనాలి రైలులో వెళు తుండగా పోయినవి. తిరిగి వెతికినా దొరకలేదు. దస్తావేజు దొరికినయెడల ఈ నెంబరుకు 9989344997కు సమాచారం ఇవ్వగలరు.




వ్యాఖ్యాత సుజాత

## ఘనంగా ఆధ్యాత్మిక ప్రవచనం

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 13 (ప్రభన్యూస్):స్థానికబృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక పై సాహితా వేత్త వ్యాఖ్యాత ఎ.వి.కె. సుజాత మహిమాన్వితం - మహేశ్వరుని నామం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. శివుని పతిగా పొందాలని తపస్సు చేస్తున్న సోదరి గౌరీదేవి వద్దకు వచ్చిన నారాయణుని తన అభీష్టం త్వరగా నెరవేరే మార్గం తెలుపమన్నేది - వేదముల నుండి స్వీకరించబడినవి శివునికి ప్రీతికరమైన నూట ఎనిమిది నామాలను రోజూ మూడు పూటలా ఒకసంవత్సారం నియ మంగా పఠించమని గౌరిదేవికి నారా యణుడు చెప్పాడు పార్వతి శివ అష్టోత్తరం ప్రతిరోజు మూడుపూటలా ఒకసంవత్సారం పఠించి శివుని వివాహ మాడిందన్నారు. త్రినేత్రుడు శివుడని, అగ్నినేత్రము పాపాలను దహిస్తుందన్నా రు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సి.హెచ్ మస్తానయ్య కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వర రావు జ్యోతిని వెలిగించి కార్యక్రమము ప్రారంభించారు.


మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో

I.A.NO. 253 OF 2024 IN A.S.NO 51/2022

Between :

కంచర్ల శాంతి మరియు ఇతరులు – పిటీషనర్లు / అప్పిలెంట్లు

మరియు

కంచర్ల సత్యనారాయణ మరియు ఇతరులు – రెస్పాండెంట్‌లు / రెస్పాండెంట్‌లు

To

కంచర్ల రత్న ప్రసాద్ తండ్రి లేట్ సత్యనారాయణ నివాసము సూర్యాపేట ప్రస్తుత నివాసం పట్టాభి సీతారామయ్య నగర్, 11వ లేన్, బాటిళ్ల కంపెనీ దగ్గర, గుంటూరు టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (R2)

పై పిటీషనర్లు మీ పై మరియు ఇతరులపై పిటీషన్‌ను పైన తెలిపిన కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపిన అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున మీ హాజరు కొరకు పై కేసు ది. 26-09-2024వ తేదీకి పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున ఆ తేదీన ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై కేసు మీ పరోక్షములో తీర్పు చేయబడును.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు

వి.వెంకటేశ్వరరావు

మరియు

ఆర్.సత్యం

అప్పిలెంట్లు తరఫు న్యాయవాదులు, సూర్యాపేట.

సెల్ : 9848202964




వినాయకుడికి పూజలు చేస్తున్న నూరిఫాతిమా, కార్పొరేటర్ మహమూద్ తదితరులు

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### గుంటూరు తూర్పు వైసీపీ ఇన్‌చార్జి నూరిఫాతిమా

గుంటూరు ఈస్ట్, సెప్టెంబర్ 13 (ప్రభన్యూస్) : టీడీపీ ప్రభుత్వం అధికారం చేప ట్టిన నుంచి అన్యాయలు, దాడులు, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఆ సిద్ధివినాయకుడి పరిష్కరించి 2029లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని ఆ విఘ్నేశ్వరుడిని కోరినట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి షేక్. నూరిఫాతిమా తెలిపారు.వినాయక చవితి పురస్కరించుకునిశుక్రవారం 4వ డివిజన్ రెడ్ల బజార్ కన్నా హోటల్ వద్దవైస్సార్సీపీ నేతలు కన్నా రాఘవ రెడ్డి, రాజేష్, కన్నా యూత్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ముఖ్యఅతిథిగా నూరిఫాతి మా, స్థానిక కార్పొరేటర్ షేక్ మహమూద్‌ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నసంతర్పణ చేశారు.అనంతరం 13వ డివిజన్ కొల్లి కోటి రెడ్డి బజార్ లో మల్లెల కృష్ణ దోర్నాల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమానికి నూరిఫాతిమా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమూద్ కన్నా రాజేష్ రెడ్డి కన్నా, ,కేసరి ఆదినారాయణ రెడ్డి, కేసరి సుబ్బారెడ్డి, యిర్రి సాయి, ఆజిస్, రాజశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, సాగర్, చంటి, పాల్గొన్నారు.



చవితి ఉత్సవ పూజలో పాల్గొన్న శైలజమ్మ తదితరులు

## ఘనంగా గణపతి ఉత్సవాలు

గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : శ్రీబాల గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు తోటలో అష్టమ గణపతి మహో త్సవాలు అత్యంత వైభోపేతంగా జరుగుతున్నాయి.వేడుకల్లో భాగంగా అమ్మ వారి ఉపాసకు రాలు శైలజమ్మ నేతృత్వంలో మహా గణపతికి మహా హారతి కార్యక్రమం జరిగింది. కమిటీ సభ్యులు పూజాది కార్య క్రమాలను పర్యవేక్షించారు.


**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**

APTUS

8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

**అనుబంధం-IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు 1. శ్రీ వేముల శ్రీనివాసరావు, 2. శ్రీ యామల చినసుబ్బారావు & 3. శ్రీ నర్రా అశోక్ వారికి డిమాండ్ నోటీసు తేది: 18-08-2023 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు ఎల్ఎపి - నిర్మాణ లోన్ ఖాతా నెం: AVINUK0105263 కొరకు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.7,78,996/- (ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు /ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 10వ రోజు సెప్టెంబర్, 2024న "లాంఛనప్రాయంగా స్వాధీనం" చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే మొత్తం రూ.8,87,551/- (ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) 22-08-2024 నాటికి మరియు అపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

స్థిరాస్తి వివరణ

దిగువ ఆస్తి యావత్తూ : గుంటూరు జిల్లా - నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా - వినుకొండ ఎస్ఆర్ఓ - వినుకొండ మండలం - నీలగంగవరం గ్రామ పంచాయతీ - చౌటపాలెం గ్రామం - డి.నెం.25 దీనిలో విస్తీర్ణం ఎ.0.03 సెంట్లు, 780 లింకులు లేదా 183చ.గ.లు లేదా 153.006 చ.మీ.లు **సరిహద్దులు: ఉత్తరం:** పాట్లు వెంకటేశ్వర్లునకు చెందిన ఆస్తి, **దక్షిణం:** సిమెంటు రోడ్డు, **తూర్పు:** వేముల శ్రీనివాసరావునకు చెందిన ఇల్లు, **పడమర:** వేముల అనంతరాములకు చెందిన ఇల్లు.

తేది : 10-09-2024 సం/- అధీకృత అధికారి,

ప్రదేశం : నీలగంగవరం ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్



**రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్**

Repco Home Finance

కార్పొరేట్ కార్యాలయం : అలెగ్జాండర్ స్క్వేర్, నెం.2, (పాత నెం.34 & 35) 3వ అంతస్తు సర్దార్‌పటేల్ రోడ్డు, గ్విండి, చెన్నై - 600032, ఫోన్ : (044)- 42106650 ఇ-మెయిల్: publication@repcohome.com, వెబ్‌సైట్ : www.repcohome.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద **రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత : శ్రీ చిలంకూరి శ్రీనివాస చంద్రశేఖర్** తండ్రి సిహెచ్ రాజయ్య, డి.నెం. కొత్త 5-191/1, డి.నెం.5-190 ప్రక్కన మెయిన్ రోడ్డు, రావిపాడు నజారాంపేట, గుంటూరు -522603 **సహరుణగ్రహీత-I : శ్రీమతి సిహెచ్ నిర్మలా మేరీ** భర్త శ్రీ చిలంకూరి శ్రీనివాస చంద్రశేఖర్ డి.నెం. కొత్త 5-191/1, డి.నెం.5-190 ప్రక్కన మెయిన్ రోడ్డు, రావిపాడు నజారాంపేట, గుంటూరు -522603 **సహ రుణగ్రహీత -II : శ్రీమతి సి.హెచ్. సరోజిని** భర్త శ్రీ సి.హెచ్.రాజయ్య డి.నెం. కొత్త 5-191/1, డి.నెం.5-190 ప్రక్కన మెయిన్ రోడ్డు, రావిపాడు నజారాంపేట, గుంటూరు -522603 వారికి **డిమాండ్ నోటీసు తేది : 04-07-2024** జారీచేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపు **రుణఖాతా నెం.లు.1301860210007, 1301860210154 మరియు 1301860000172** ప్రకారం వరుసగా నోటీసులో పేర్కొనబడిన **మొత్తం రూ. 8,07,990/-, రూ.1,72,621/- మరియు రూ.73,367/- లను 03.07.2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత, సహ రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తులను దిగువ సంతకందారు **10వ రోజు సెప్టెంబర్, 2024 స్వాధీనపరుచుకున్నారు.**

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదు మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **10.09.2024** నుండి తదుపరి వడ్డీ మరియు అపై ఇతర ఖర్చులతో వరుసగా **మొత్తం రూ. 8,23,361/-, రూ.1,77,811/- మరియు రూ.75,675/- లను** కొరకు **రుణఖాతా నెం.లు.1301860210007, 1301860210154 మరియు 1301860000172** ప్రకారం **రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్,** నెం.5-37-217, 4/2వ లైన్ బ్రాడీపేట, గుంటూరు-522002 వారి ఛార్జీకి లోబడి వుండగలదు.

సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(8) ని మీ దృష్టికి తీసుకురానున్నది ఏమనగా దీని ప్రకారం, హామీగల ఆస్తి యొక్క అమ్మకం లేదా బదలాయింపు కొరకు నిర్ధారించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా హామీగల రుణదాత ద్వారా చేయబడిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతోపాటు హామీగల రుణదాతకు ఇవ్వవలసిన బాకీలను మీరు చెల్లిస్తే, హామీగల ఆస్తి బదలాయింపు లేదా అమ్మకం కొరకు ఎలాంటి తదుపరి చర్య తీసుకోవడం జరుగదు.

**ఆస్తి వివరణ:**

**ఐటం నెం.1:** డి.నెం.292 కలిగి రావిపాడు గ్రామం, రావిపాడు గ్రామ పంచాయతీ ఏరియా, నర్సరావుపేట మండలం, నర్సరావుపేట సబ్‌రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా వద్ద ఉన్న ఖాళీ స్థల విస్తీర్ణం 80.88చ.గ.లు లేదా 67.62చ.మీ.లు. సరిహద్దులు : తూర్పు : శంకరవు బ్రహ్మయ్య యొక్క మిగిలిన ఆస్తి, 104 అడుగులు, దక్షిణం : హైవేస్ రోడ్డు - 7 అడుగులు, పడమర : శ్రీనివాస చంద్రశేఖర్ యొక్క స్థలము మరియు ఇల్లు, 104 అడుగులు,ఉత్తరం : డొంక, 7 అడుగులు.

**ఐటం నెం.2:** డి.నెం.292 కలిగి రావిపాడు గ్రామం, రావిపాడు గ్రామ పంచాయతీ ఏరియా, నర్సరావుపేట మండలం, నర్సరావుపేట సబ్‌రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా వద్ద ఉన్న స్థల విస్తీర్ణం 489చ.గ.లు లేదా 408.81చ.మీ.లు. సరిహద్దులు : తూర్పు : శంకరవు బ్రహ్మయ్య యొక్క స్థలం, 112 అడుగులు, దక్షిణం : రోడ్డు - 40.6 అడుగులు, పడమర : 15 అడుగుల వెడల్పు రోడ్డు, 104 అడుగులు,ఉత్తరం : డొంక, 41 అడుగులు.

ఐటెం నెం.లు 1 & 2 యొక్క మొత్తం విస్తీర్ణం 569.88చ.గ.ల స్థలం అసెస్‌మెంట్ నెం.1605 కలిగి తదుపరి అందులో నిర్మించిన భవనంతో పాటు.

సం/- అధీకృత అధికారి,

తేది : 10వ రోజు సెప్టెంబర్, 2024 రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **25.09.2024**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511718 | చిమట వి కిరణ్ | తండ్రి వెంకటేశ్వర్లు | డోర్ నెం.1-123, కొత్తలూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522646 | 24/05/2024 | 443117.11 |

**వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్